కరపత్రం
తెలుగు దిన పత్రిక
బుధవారం మార్చి 18, 2026

## తక్షణమే హామీలు అమలు చేయాలి: బీజేపీ



**గాజంగి మహేశ్వర్, కరపత్రం మెట్టుపల్లి**

మెట్ పల్లి పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని, అలాగే మండల రెవెన్యూ అధికారిగా పరిధిలోని ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ బీజేపీ తరఫున మంగళవారం ధర్నా నిర్వహించి, ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్ తో పాటు కార్యకర్తలు, నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు. యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులకు పెన్షన్, కళ్యాణ లక్ష్మి, పేదలకు గృహ నిర్మాణ పథకాలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## అపూర్వ సహోదరుల అద్భుత విజయం



**గాజెంగి మహేశ్వర్ కరపత్రం మెట్టుపల్లి**

జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం ఆత్మనగర్ పెద్ద తండాకు చెందిన భూక్య పురుషోత్తం, వనిత దంపతుల ఇద్దరు కుమారులు, భూక్య వంశీకృష్ణ ఐడిబిఐ బ్యాంకులో జూనియర్ అసిస్టెంట్ మేనేజర్ గా, తమ్ముడు భూక్య అరవింద్ తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఆఫీస్ అసిస్టెంట్ గా ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రుల కల నెరవేర్చడమే కాకుండా, నేటి యువతకు ఆదర్శంగా నిలిచారు. వీరిని గ్రామస్తులు అభినందించారు.

## కోరుట్ల అంగన్వాడీ టీచర్‌కు .జాతీయ స్థాయి అవార్డు



**కరపత్రం ప్రతినిధి, కోరుట్ల**

కోరుట్ల అంగన్వాడీ టీచర్‌కు జాతీయ స్థాయి అవార్డు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతిలో జరిగిన బహుజన సాహిత్య అకాడమీ 18వ జాతీయ సదస్సులో, కోరుట్లకు చెందిన అంగన్వాడీ టీచర్ మేకల సాయీశ్వరికి 2026లో ఉమెన్ లీడర్‌షిప్ నేషనల్ అవార్డును మార్చి 15న ప్రదానం చేశారు. నల్లా రాధాకృష్ణ, యు. సుబ్రమనియన్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. మహిళా సాధికారత, సామాజిక సేవలో మేకల సాయీశ్వరి చేసిన కృషికి ఈ గౌరవం లభించిందని, ఇది మహిళామణులకు గర్వకారణమని పలువురు ప్రశంసించారు.

## మల్లాపూర్ లో మల్లన్న జాతర



### ▪ భక్తుల మొక్కులు చెల్లింపు

**గాజంగి మహేశ్వర్, కరపత్రం మెట్టుపల్లి**

మల్లాపూర్ లో మల్లన్న జాతర: భక్తుల మొక్కులు చెల్లింపు జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల కేంద్రంలో శ్రీ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవం యాదవ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మహా అన్నదానం నిర్వహించగా, భక్తులు అగ్నిగుండంలో నడిచి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంపీడీవో జగదీష్, ఆర్ఐ రాజేష్, గ్రామ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, ఉప సర్పంచ్ గడ్డం సోమిరెడ్డి, మాజీ జడ్పిటిసి సంధి రెడ్డి శ్రీనివాస్ తో పాటు వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయాలపాలైన బిట్ల కిరణ్‌కు అండగా నిలిచిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్)

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట మార్చి 17**

జమ్మికుంట పట్టణ పరిధిలోని మోత్కులగూడెం గ్రామానికి చెందిన బిట్ల కిరణ్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హన్మకొండలోని ఏకశిలా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ఆసుపత్రికి చేరుకుని కిరణ్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.గాయాల తీవ్రతను పరిశీలించిన అనంతరం, బాధితుడి కుటుంబానికి అండగా నిలుస్తూ చైర్మన్ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడి, కిరణ్ త్వరలోనే కోలుకుని మామూలు జీవితం గడుపుతాడని ధైర్యం చెప్పారు.

## మొక్కజొన్న కొనుగోలు వెంటనే చేపట్టాలి

### . రైతు ఐక్య వేదిక



**గాజంగి మహేశ్వర్, కరపత్రం మెట్టుపల్లి**

మొక్కజొన్న కొనుగోలు వెంటనే చేపట్టాలి: రైతు ఐక్య వేదిక రైతు ఐక్య వేదిక నాయకులు ప్రభుత్వం తక్షణమే మార్క్ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు చేపట్టాలని మంగళవారం డిమాండ్ చేశారు. మల్లాపూర్ పర్యటనలో మాట్లాడుతూ, ఈ నెల 24న మెట్టుపల్లిలో ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు ఐక్యవేదిక అధ్యక్షులు పన్నాల తిరుపతి రెడ్డి, జిల్లా అధ్యక్షులు రమేష్ రెడ్డి, మండల అధ్యక్షులు డబ్బా రమేష్, రైతులు మహిపాల్, గంగరాజాం, నరసారెడ్డి, ఆదిరెడ్డి, చిట్టి రెడ్డి పాల్గొన్నారు. జగిత్యాల జిల్లా, కోరుట్ల, జగిత్యాల ప్రాంతాల్లో ఈ సంఘటన జరిగింది.

## లింక్ రోడ్డు ఏర్పాటుపై కాంగ్రెస్ ఇంచార్జ్ కు వినతి



**గాజంగి మహేశ్వర్, కరపత్రం మెట్టుపల్లి**

లింక్ రోడ్డు ఏర్పాటుపై కాంగ్రెస్ ఇంచార్జ్ కు వినతి జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం వెంకట్రావుపేట్ నుండి నర్శపురం, హనుమాన్ గొర్రెపల్లి, వాల్గొండ వరకు లింక్ రోడ్డు ఏర్పాటు చేయాలని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగా రావుకు మూడు గ్రామాల సర్పంచులు కలిసి వినతిపత్రం మంగళవారం అందించారు. ఈ వినతిపై జువ్వాడి నర్సింగా రావు సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణం వల్ల ఆయా గ్రామాలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని ఆశిస్తున్నారు.

## ఎల్లం పేట్‌లో ఘనంగా ఇఫ్తార్ విందు

### ▪ పాల్గొన డీసీసీ అధ్యక్షుడు



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**

మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ఎల్లం పేట్‌లో నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ముస్లిం సోదరులు పవిత్ర రంజాన్ మాసంలో నెలరోజుల పాటు ఆచరించే ఉపవాసాల అనంతరం నిర్వహించే ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీక అని ఆయన అన్నారు. ఎల్లం పేట్ మున్సిపాలిటీ పరిధిలోని సోనీ ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ చేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు.

### ▪ ఇఫ్తార్ విందు పట్ల విమర్శలు

పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఉపవాసాల విరమణ లో ఆహార వితరణ చేయడం మంచి సంప్రదాయం.ముస్లింలకు ముఖ్యంగా ఖర్చు భరించలేని పేద ముస్లింలకు విందు ఖర్చులు తగ్గించడానికి, వారి ఉపవాస దీక్షలను గౌరవించడానికి ఇఫ్తార్ విందులు చేయడం ఒక ఆనవాయితి.కానీ ఇఫ్తార్ విందులు పూర్తిగా రాజకీయ లాభాపేక్షతో కూడుకున్నవని సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి.ఇఫ్తార్ విందులో పాల్గొనే హిందూ నాయకులు ముస్లింల వేషధారణతో ఆహారము ఆరగించడం పట్ల ప్రజలు పెదవి విరుస్తున్నారు.రంజాన్ మాస ఉపవాసాలు ఉంటున్నది ముస్లింలా.. హిందువులా అనే విమర్శ సామాన్య జనంలో వినిపిస్తున్నది.హిందువులు ముస్లిం బంధువులకు ఆహారము సమకూర్చడము కాకుండా ఆ హిందూ నాయకులే దీక్ష విరమించే సమయంలో భుజించడము ఏమిటని?..రంజాన్ పవిత్ర మాసంలో హిందువులు ఉపవాసాలు ఉండరు కదా, ఈ హిందూ నాయకులకు ముస్లింలు ఆహారము తినిపించాల్సిన అవసరం ఏముందని, తినే అవసరము నాయకులకు ఏమిటని అందరూ ఈ రాజకీయ విందులు చూసి నవ్వుకుంటున్నారు.

## కార్పొరేట్ శక్తులకు కేంద్ర ప్రభుత్వం వత్తాసు పలుకుతుందనిఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నా సిపిఎం జిల్లా నాయకులు మల్లేశం

**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట మార్చి 17**



కార్పొరేట్ శక్తులకు కేంద్ర ప్రభుత్వం వత్తాసు పలుకుతుందని సిపిఎం జిల్లా నాయకులు మల్లేశం ఆరోపించారు. మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం బండపోసానిపల్లి గ్రామంలో మంగళవారం నాడు నిర్వహించినఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి కార్పొరేట్ శక్తులకు వత్తాసు పలుకుతుందని మండిపడ్డారు. నూతనంగా తెచ్చిన చట్టం వల్ల కూలీలకు ఇబ్బందులు ఏర్పడతాయని రెండు పూటలా ఫోటోలు తీయడం జరుగుతుందని దీంతో కూలీలు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. ఉదయం సాయంత్రం వేళల్లో ఉపాధి హామీ కూలీలకు పనులు చేయాలని నిబంధన వలన ఉపాధి కూలీలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని నూతన చట్టం అమల్లోకి తీసుకురావడం వల్ల రాబోవు రోజుల్లో ఉపాధి హామీ పని నిర్వీర్యం అవ్వడమే కాకుండా ఉపాధి పని చేసినటువంటి కూలీల కు పని ఒత్తిడి వలన పనులకు వెన్నెల వద్ద అని ఆలోచనలు చేస్తున్నామని వారుఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలోయు సిపిఎం జిల్లా నాయకులు మల్లేశం, సిపిఎం నాయకులు మండల కార్యదర్శి సభ్యులు గౌరీ, మండల కమిటీ నరేందర్ సుధాకర్ కూలీలు తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదం -- టాటా ఏసీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసిన పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్



**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట, మార్చి 17:**

మోత్కులగూడెం గ్రామానికి చెందిన బిట్ల రామస్వామి (60), తండ్రి బాలయ్య, మంగళవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తన కుమారుడు బిట్ల కిరణ్ కుమార్ ఈ నెల 11న జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయంపై వివరాలు వెల్లడించారు.ఫిర్యాదు ప్రకారం, కిరణ్ కుమార్ తన ద్విచక్ర వాహనం (టీ ఎస్ 02 ఇవి 9540)పై రామన్నపల్లి వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా కొత్తపల్లి చౌరస్తా వద్ద రోడ్డు పక్కన నిలిపి ఉంచిన టాటా ఏసీ వాహనం (టీ ఎస్ 02 యూ బీ 7934)ను గమనించక ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో అతనికి తల నుదుటి భాగంలో, కుడి కన్ను వద్ద రక్త గాయాలు కాగా, ఎడమ భుజానికి తీవ్ర గాయాలు అయ్యాయి.అదేవిధంగా, రోడ్డు పక్కన అజాగ్రత్తగా వాహనం నిలిపి ఉంచిన వ్యక్తి బాసడి గణేష్‌గా గుర్తించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు.

## హిందూ సమ్మేళన నిర్వహణ కోసం కమిటీ ఏర్పాటు

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ మార్చి 17**



సంఘ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా కరీంనగర్ పట్టణం హౌసింగ్ బోర్డ్ లో హిందూ సమ్మేళనం నిర్వహించడానికి కమిటీని ఏర్పాటు చేశారు.శ్రీ యజ్ఞవరాహస్వామి హిందూసమ్మేలనసమితి గా ఈ కమిటీ కి ఈ సందర్భంగా నామకరణం చేశారు. పుర ప్రముఖులు చందాసుధాకర్ ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. కమిటీ కి అధ్యక్షులుగా చొల్లేటి రమేష్ ,కార్యదర్శి గాబూట్ల పవన్ కుమార్ , కోశాధికారిగా గంద్ర సత్యనారాయణమహిళా ప్రముఖులుగా బండపల్లి ఉదయ తదితరులను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న విభాగ్ సహవ్యవస్థాప్రముఖ్ దావులూరి మురళీధర్ మాట్లాడుతూ హిందూ సమ్మేళన ఆవశ్యకత , ఎందుకు నిర్వహించుకోవాలనే విషయంపైన అవగాహన కల్పించారు చొల్లేటి రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బస్తీ ప్రముఖ్ కూనాడి రాంరెడ్డి ,మండల కార్యవాహ మాదాసు విక్రమ్ , మండలవ్యవస్థాప్రముఖ్ తాడెంఐలయ్య , శాఖా కార్యవాహ ఎం లక్ష్మీనారాయణ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ లో కొకైన్, ఓజీ కుష్ స్వాధీనం.. ఇద్దరి అరెస్ట్



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**

మేడ్చల్ లో కొకైన్, ఓజీ కుష్ స్వాధీనం.. ఇద్దరి అరెస్ట్

మేడ్చల్ జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ అధికారులు రూ. 9 లక్షల విలువైన 76.77 గ్రాముల కొకైన్, 200 గ్రాముల ఓజీ కుష్ స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో ఇద్దరిని అరెస్ట్ చేసి, ఒక కారును స్వాధీనం చేసుకున్నారు. సుచిత్ర సర్కిల్లో రూట్ వాచ్ నిర్వహించగా ఈ డ్రగ్స్ పట్టుబడ్డాయి. అరెస్ట్ అయిన ఇన్సోత్సింగ్ నాగ్పాల్ అనే నిందితుడు, ముంబాయిలోని బోబ్రీలీ కేఫ్ వద్ద అబుజ్ అనే వ్యక్తి నుంచి కొకైన్ తీసుకున్నట్లు విచారణలో వెల్లడించారు. మేడ్చల్ ఎక్సైజ్ సూపరింటెండ్ షేక్ ఫయాజ్ ద్దీన్ ఈ వివరాలను తెలిపారు. రెండు కేసులు నమోదు చేశారు.

